# గ్రామాల పేర్లు మార్చాలి

**సీఎంకి వినతి పత్రం సమర్పించిన 'ఆంద్రాజు'**



**కలిదిండి,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆంద్రాజు శ్రీనివాసరావు ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడుని కలిసి అర్జీ అందించినారు. ఉమ్మడి శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా వరకు ఉన్న అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి ఏదైనా ఒకకార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలని, అగ్నికుల క్షత్రియుల గ్రామాల ప్రస్తుతం పిలుస్తున్న పల్లెపాలెం గ్రామాన్ని పల్లవపాలెం గ్రామాలుగా రాష్ట్రవ్యాప్తంగా జీవో ద్వారా మార్పు చేయాలని కోరారు.గత 30సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర బీసీసెల్

- తరువాయి 2లో..

నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,15 డిసెంబర్ 2024
8 పేజీలు

## 16న సిఎం చంద్రబాబు

# పోలవరం రాక

**- పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి, జెసి**





**పోలవరం,మేజర్‌న్యూస్ :** ఈనెల 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పోలవరంలో శనివారం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ప్రాజెక్ట్ సమావేశపు హాలులో అధికారులతో పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ ఉదయం సుమారు 10.45ని.లకు రాష్ట్రముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో పోలవరం ప్రాజెక్ట్ సైట్‌కి చేరుకుంటారని, అనంతరం డయాఫ్రమ్ వాల్,తదితర ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం అధికారులతో కలిసి పోలవరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై సమీక్షించి, పనుల వేగవంతం చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేస్తారన్నారు.ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమయ్యేలా ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు

- తరువాయి 2లో..



## ప్రశాంతంగా 1215 సాగునీటి

# సంఘాలకు ఎన్నికలు

**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రక్రియ ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలో వెస్టన్ డెల్టా మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ కు సంబంధించిన సంబంధించిన 1,260 ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 1,215 ప్రాదేశిక నియోజకవర్గం మాత్రమే ఎన్నికలు పూర్తి అయ్యాయని, ఇంకా 45 ప్రాదేశిక నియోజవర్గాలకు ఎన్నికలు జరగాల్సి ఉందన్నారు. అలాగే 112 నీటి సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక జరగాల్సి ఉండగా 110నీటి సంఘాలకు అధ్యక్షులు,109 నీటి సంఘాలకు ఉపాధ్యక్షులు ఎంపిక పూర్తయింద న్నారు. ఇంకా రెండు నీటి సంఘాలు అయిన మొగల్తూరు మండలం కాళీపట్నం, మచ్చగడ నీటి సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎంపిక జరగాల్సి ఉండగా, దిరుసుమర్రు నీటి సంఘానికి ఉపాధ్యక్ష పదవికి ఎంపిక జరగాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా

# గోపీ మూర్తి ప్రమాణ స్వీకారం

**అమరావతి/ ఏలూరు,సూర్య బ్యూరో :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన బొర్రా గోపీ మూర్తి శనివారం అమరావతిలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు వెలగపూడిలోని రాష్ట్ర అసెంబ్లీ భవన ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ఆయనతో ప్రమాణం చేయించారు.

- తరువాయి 2లో..

## నూతన శోభను సంతరించుకుంటున్న

# ఏలూరు రైల్వే స్టేషన్

**- ఎంపీ పుట్టా మహేష్ కృషితో రూ.21 కోట్లు మంజూరు చేసిన కేంద్రం**
**- శరవేగంగా జరుగుతున్న ఆధునికీకరణ పనులు**








**ఏలూరు,సూర్యబ్యూరో :** సుదీర్ఘకాలంగా అభివృద్ధికి నోచని ఏలూరు రైల్వే స్టేషన్ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో నూతన శోభను సంతరించుకుంటుంది. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మొదటిసారి ఎంపీగా విజయం సాధించిన ఆయన అభివృద్ధిపై దృష్టి సారించారు. ఏలూరు జిల్లా ప్రజల విజ్ఞప్తి మేరకు సమస్యల వలయంలో చిక్కుకున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడానికి సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలను కలిసి రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ విజ్ఞప్తి చేశారు.

- తరువాయి 2లో..



## హైందవ శంఖారావం సభకు మంత్రి

# పార్థసారధికి ఆహ్వానం

**విజయవాడ/ఏలూరు,మేజర్‌న్యూస్:** దేవాలయ నిర్వహణ వ్యవస్థ ప్రక్షాళన కోసం దేశంలోనే తొలిసారి రాష్ట్రంలోని గన్నవరంలో జనవరి 5న నిర్వహిస్తున్న హైందవ శంఖారావం బహిరంగ సభలో పాల్గొనవలసిందిగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని విశ్వహిందూ పరిషత్ నాయకులు కలసి ఆహ్వానించారు. శనివారం విజయవాడ ఎంజీ రోడ్డులోని మంత్రిక్యాంప్

- తరువాయి 2లో..

# నూతన శోభను సంతరించుకుంటున్న ఏలూరు రైల్వే స్టేషన్

మొదటిపేజీ తరువాయి

రైల్వే శాఖ కేంద్రమంత్రి, రైల్వే శాఖ అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఎంపి విన్నపాలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఏలూరు రైల్వేస్టేషన్లో ఆధునికీకరణ పనులు చేపట్టేందుకు అమృత్ భారత్ పథకం కింద రూ.21 కోట్లు మంజూరు చేసింది.

**- చురుగ్గా సాగుతున్న అభివృద్ధి పనులు -** అమృత్ భారత్ పథకం కింద కేంద్ర మంజూరు చేసిన నిధులతో ఏలూరు రైల్వే స్టేషన్లో అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చురుగ్గా సాగుతున్నాయి.ఈ రైల్వేస్టేషన్లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు సమకూరుతున్నాయి. ప్రస్తుతం రైల్వేస్టేషన్లో ఆధునికీకరణ పనులు 70శాతం మేర పూర్తయినట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రైల్వే స్టేషన్లో ఫ్లాట్ ఫారం ఎత్తు పెంచి అభివృద్ధి చేసే పనులు పూర్తయ్యాయి. ప్రయాణికుల నిరీక్షణ భవనం, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం తుది దశకు చేరుకుంది. ఫ్లాట్ ఫారంపై ప్రయాణికులు నిరీక్షించే ప్రాంతాల్లో నీడను కల్పించడానికి వీలుగా రైల్వే స్టేషన్ కు ఇరువైపులా రేకుల షెడ్ల నిర్మాణం పూర్తయింది. రైల్వే స్టేషన్ చివరన ఉన్న ఫ్లాట్ ఫారం అభివృద్ధి పనులు ముమ్మురంగా జరుగుతున్నాయి. ప్రయాణికులకు శుద్ధ జలాలు అందించడం కోసం ఫ్లాట్ ఫారాలపై ప్రత్యేకంగా పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్ ఎదుట అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించనున్నారు. మార్చి నెలాఖరు నాటికి ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో రైల్వే అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

**- ఎంపీకి ప్రశంసలు -** ఎంపీగా అడుగుపెట్టిన వెంటనే ఏలూరు రైల్వే స్టేషన్ రూపు రేఖలు మార్చుతున్న ఎంపీ మహేష్ కుమార్ పై ఏలూరు జిల్లా ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.దేశంలో అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో ఏలూరు 85వ స్థానంలో ఉంది. 'ఏ' కేటగిరి రైల్వే స్టేషన్లలో ఒకటిగా ఉన్న ఏలూరు రైల్వే స్టేషన్ నిత్యం 10 వేల మంది ప్రయాణికులకు సేవలందిస్తుంది.

# హైందవ శంఖారావం సభకు మంత్రి పార్థసారథికి ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో మంత్రి పార్థసారథిని కలిసిన విశ్వహిందూ పరిషత్ నాయకులు కస్తూరి సూర్యప్రకాష్,మేడిశెట్టి పాములు, గారపాటి సీతారామాంజనేయ చౌదరి, హైందవ శంఖారావం ఏలూరు జిల్లా నిధి సేకరణ ప్రముఖ్ కట్నేని కృష్ణ ప్రసాద్, బిజెపి నూజివీడు నియోజకవర్గ కన్వీనర్ జి.ఆర్.కె.రంగారావు హైందవ శంఖారావం సభ ముఖ్య ఉద్దేశాలను వివరించి హైందవ శంఖారావం కరపత్రాలను మంత్రికి అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం సభకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తాను అని హామీ ఇచ్చారు.

# సిపిఐ పార్టీని బలోపేతం చేయండి

### - డివిజన్ నాయకులు గుజ్జా మోహన్‌రావు

**చింతూరు, మేజర్ న్యూస్ :** సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని సిపిఐ డివిజన్ నాయకులు గుజ్జా మోహన్‌రావు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. చింతూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కరణం చిన్నరామయ్య అధ్యక్షతన గ్రామ శాఖ సమావేశంను శనివారం నిర్వహించారు. చింతూరు మండలంలోని కొత్తపల్లి పంచాయతీలోని నెలకోట, వేములరాయి, సుకుమామిడి, గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా చేపట్టాలని కార్యకర్తలను కోరారు.

## ప్రకృతి ఆరాధికులు ఆదివాసి పూజారులకు గౌరవ వేతనం చెల్లించాలి

**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పాత కొండేపల్లి గ్రామంలో శనివారం ఆది సంక్షేమ పరిషత్ 3898/90, కోయ (గోండి) ధర్మ ప్రచార సమితి మరియు ఆదివాసి తలపత్తుల సంఘం ఆధ్వర్యంలో కోయ పూర్భం 4వ సదస్సును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కూర నాగేశ్వరరావు, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి కోయ సమాజ్ అధ్యక్షులు సోయం భీమ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసులు భూమి, నీరు, గాలి, నిప్పు, చెట్లను పూజించే ప్రకృతి ఆరాధికులకు వారి యొక్క గ్రామ పెద్దలు, పూజారులకు, ఆదివాసి తలపతులకు మిగతా మత పెద్దలకు అనగా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, జైనులకు వర్తింపచేస్తున్న టువంటి గౌరవ వేతనాలు ఆంధ్రప్రదేశ్‌లోని 8 ఐటిడిలకు అన్ని తెగలకు చెందిన పూజారులు, ఏపారులకు వర్తింపచేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అన్ని ఐటీడీలలో పరిధిలోని ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి రంగాలలో రక్షణకు ఆదివాసులకు ఉద్యోగ భద్రత కోసం ప్రత్యేకమైన "ఆదివాసి ఉద్యోగ నియామక చట్టాన్ని" టీఏసి తీర్మానంతో రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో తయారుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గ్రామాల పేర్లు మార్చాలి

మొదటిపేజీ తరువాయి

కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాస్‌కు గుర్తించి అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో డైరెక్టర్‌గా నియమించినందుకు సీఎంకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల పేర్లు మార్చేలాగా జీవో ద్వారా మార్పు తీసుకు రావాలని తెలిపారు. క్షత్రియ సామాజికవర్గం సమస్యలను మంగళగిరిలో ఉన్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం సమర్పించారు.

# 16న సిఎం చంద్రబాబు పోలవరం రాక

మొదటిపేజీ తరువాయి

ఏర్పాట్లు చేయాలన్నారు. ముందుగా హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం డయాఫ్రమ్ వాల్, తదితర నిర్మాణ ప్రాంతాలలో ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పనుల ప్రగతిపై ప్రాజెక్ట్ ఇంజినీర్లు కలెక్టర్‌కు వివరించారు.ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు.ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి పాల్గొనే అన్నిప్రదేశాలలో పోలీసుసిబ్బందితో గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేశామన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్టు సిఈనరసింహమూర్తి,అదనపు ఎస్పీ నక్కాసూర్యచంద్రరావు, జంగారెడ్డి గూడెం ఆర్డీఓ ఎం.వి.రమణ, పోలవరం డిఎస్పీ ఎం.వెంకటేశ్వ రరావు, ఏ.ఆర్.డిఎస్పీ చంద్రశేఖర్, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గోపీ మూర్తి ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి

అనంతరం బొర్రా గోపీ మూర్తికి మండలి ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపి, శాసన మండలికి సంబంధించిన నియమ, నిబంధనలు, కార్యకలాపాల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) ఎమ్మెల్సీలు కె.ఎస్. లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఉపాధ్యాయులు, నూతన ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు, అసెంబ్లీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ హాల్ సేవలు స్ఫూర్తిదాయకం







### - ఎమ్మెల్యే కొండబాబు

**కాకినాడ,మేజర్‌న్యూస్:**టౌన్‌హాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని కాకినాడ అర్బన్ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) కొనియాడారు. చలికాలం సందర్భంగా బీదలకు దుప్పట్లపంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం టౌన్‌హాల్ ప్రాంగణంలో కొండబాబు ప్రారంభించారు. అంతకుముందు ఆధునీకరించిన టౌన్‌హాల్ కార్యాలయాన్ని కొండబాబు ప్రారంభించారు.శాసనసభ్యులు కొండబాబును పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకగా శాలువతో కమిటీ ఉపాధ్యక్షులు రఘు సత్కరించారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన టౌన్ హాల్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బీదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడమే కాక విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్కాలర్‌షిప్‌ల పేరుతో నిర్వహించే కార్యక్రమం ద్వారా ఎంతోమంది విద్యార్థులు లబ్ధిపొందడమే కాక వారి వారి జీవితాలలో స్థిరపడ్డారని ఆయన అన్నారు. టౌన్ హాల్ కమిటీ సభ్యులు అందరూ సంయుక్తంగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రతి సంవత్సరం అనేక కార్యక్రమాలను నిర్వహించడమే కాక జాతీయపండుగలను సైతం నిర్వహించిరానున్న తరానికి వాటి విశిష్టతను పరిచయం చేయడం అభినందనీయ మన్నారు.టౌన్ హాల్ కమిటీ ఉపాధ్యక్షులు రఘు మాట్లాడుతూ ఎంతో ఉత్తమమైన ఆశయాలతో ఏర్పాటు చేయబడిన లిటరరీ అసోసియేషన్ (టౌన్‌హాల్)వాటి అమలుకు నిరంతరం అంకితభావంతో పని చేయడమే తమ కమిటీ లక్ష్యమన్నారు.

కార్యదర్శి పాబోలు చిన్న పున్నయ్య మాట్లాడుతూ సుమారు రెండు లక్షల రూపాయలు విలువచేసే దుప్పట్లను 500 మందికి పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. ఈ మొత్తం సభ్యుల సహకారంతో నెరవేర్చడం జరిగిందన్నారు. దుప్పట్లతో పాటు పళ్ళు బిస్కెట్లు వంటివి కూడా అందజేశామని అన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంచడంకోసం స్కాలర్ షిప్‌లు అందజేయడం, క్రీడాకారుల్లో క్రీడల పట్ల స్ఫూర్తిని నింపడంకోసం క్రీడలు నిర్వహించడం మరియు అనేక ప్రదర్శన నిర్వహిస్తూ సమాజానికి అన్ని విధాల సేవలు అందిస్తున్నామని చెప్పారు, సభ్యుల ఆరోగ్య పరిరక్షణపై కూడా ప్రత్యేకత తీసుకొని ప్రతి సంవత్సరం పలు వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వారికి అవసరమైన ఆరోగ్య రక్షణ కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టౌన్ హాల్ కమిటీఉపాధ్యక్షులు జివి రఘునాథ్(రఘు) కార్యదర్శి పాబోలు చిన్న పున్నయ్య,సంయుక్త కార్యదర్శి వి సుబ్రహ్మణ్యం (మాస్టర్), కోశాధికారి ఎం.సూర్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు సుసర్ల సుబ్రహ్మణ్యం, బచ్చు శేఖర్, నెక్కంటి శ్రీనివాస్,బచ్చు శివప్రసాద్,ఎం.సత్యనారాయణ, పి.రామచంద్రరాజు, పెద్దిరెడ్డి సతీష్, బసవ ప్రభాకర్‌తోపాటు వెత్సా ఆనంద్,జ్యోతులరాము, పూర్వఅధ్యక్షులు భామిరెడ్డి, గోవిందరాజులు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు : ఆర్డీవో దాసిరాజు





**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని గోదావరి గట్టున డంపింగ్ యార్డులో నిల్వఉన్న51 టన్నుల చెత్తను తొలగించేందుకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు చేపడతామని ఆర్డీవో దాసి రాజు అన్నారు. శనివారం ఆయన చాంబర్లో విలేకరులతో మాట్లాడారు. పట్టణానికి చెందిన ఓసూ రి దేవేంద్ర పనికర్ పట్టణంలో పేరుకుపోయిన చెత్త,నీటి కాలుష్యం,వాయు కాలుష్యం వల్లప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని ఢిల్లీలోని గ్రీన్‌ట్రిబ్యునల్‌లో కేసువేశారు. న్యాయమూర్తులు ఆదేశాల మేరకు చెన్నై సెంట్రల్ పొల్యూషన్ బోర్డు సభ్యులు శుక్ర, శనివారాల్లో ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నీటికి సంబంధించి ఆరు శాంపిల్స్, వాయు కాలుష్యానికి సంబంధించి రెండు శాంపిల్స్ సేకరించినట్లు ఆర్డీవో తెలిపారు. జనావాసాలోనూ, గోదావరి గట్టు పైన, గోదావరిలోని నీటిని తదితర ప్రాంతాల్లో శాంపిల్స్ సేకరించినట్లు ఆయన తెలిపారు.డంపింగ్ యార్డ్ నిర్వహణ కోసం గతంలో వేముల దీవి ప్రాంతాన్ని ఎంపిక చేయగా అక్కడి ప్రజలు తిరస్కరించారన్నారు. తాజాగా రుస్తుంబాధలో ప్రభుత్వం స్థలం కొని సిద్ధంగా ఉంచిందని ప్రజల నుండి వ్యతిరేకత రావటంతో చెత్తను తొలగించటం ఆలస్యమైందని ఆర్డీవో తెలిపారు. రెండు రోజులు పర్యటించిన చెన్నై బృందం తక్షణం పేరుకుపోయిన చెత్తను తొలగించాలని తెలిపినట్లు, ఉన్నతాధికారుల సలహాలు తీసుకుని చెత్త తొలగించే ఏర్పాటు చేస్తామన్నారు. జనవరి 7వ తేదీన నరసాపురంలో పర్యటించిన బృందం ఢిల్లీ గ్రీన్ ట్రిబ్యునల్‌కు నివేదిక సమర్పించవలసి ఉందని ఆర్డీవో తెలిపారు. తడి పొడి చెత్తలను వేరుగా వేయకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని, ప్రజలు ఈ విషయాలను గమనించి పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని ఆర్డిఓ దాసిరాజు కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య పాల్గొన్నారు.

# పశువులను కట్టడి చేయకపోతే చర్యలు : కమిషనర్ అంజయ్య



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణములో పశువులు ప్రధాన రహదారుల పైన విచ్చలవిడిగా సంచరించి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగచేయు చున్నవి. పట్టణ ప్రాధాన రహదారులను అపరిశుభ్రం చేయుచున్నందున సదరు పశువులు వలన ప్రజలకు ప్రమాదములు,ప్రాణహాని కలుగు చేయుచున్నందున పశువుల యజమానులు పశువులను కట్టడి చేసుకొని వీధుల లోనికి వదలకుండా నియంత్రించవలసినదిగా పలుమార్లు హెచ్చరి చినప్పటికి పశువుల యజమానులు హెచ్చరికలను పట్టించుకోవటం లేదని కమిషనర్ ఎం అంజయ్య అన్నారు. శనివారంసంబంధిత అధికారు లతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజారోగ్యము దృష్టిలో ఉంచు కొని పట్టణ పోలీస్ వారి సహాయముతో పశువులను పట్టించి దూర ప్రాంతములకు లేదా గోశాలలకు తరలించుటయే గాక ప్రజారోగ్య చట్టం-1939 పోలీస్ వారి ట్రాఫిక్ నియంత్రణ చట్టములను అనుసరించి పశువుల యజమానుల పై న్యాయస్థానముల యందు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. పశువుల యాజమనులు 3రోజుల్లో మీ పశు వులను రోడ్లపై రాకుండా కట్టడి చేయాలని కమిషనర్ అన్నారు. పట్టణ ప్రజలు తమ ఇంటినుండి/వ్యాపార సముదాయముల నుండి వెలువడే చెత్తను తడి చెత్త, పొడి చెత్త అపాయకరమైన చెత్తగా వేరు చేసి చెత్త డబ్బాల ద్వార మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు అందజేయవ లసినదిగానూ అదేవిధ ముగా చెత్తను రోడ్ల పై, డ్రైన్లలో,ఖాళీ స్థలములలో పడవేయవద్దని, ఉల్లంఘించినచో తగు జరిమానా విధిస్తామని ఆయన అన్నారు.

# డెంగ్యూతో విద్యార్థి మృతి చెందిన ఘటనపై ఎమ్మెల్యే బాలరాజు విచారణ





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి దూసరి విష్ణు డెంగ్యూతో మృతి చెందిన విషయం 'సూర్య' దినపత్రికలో వచ్చిన కథనానికి శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పందించి శనివారం సాయంత్రం వసతి గృహాన్ని సందర్శించి పరిశీలి ంచారు. వసతి గృహంలోని విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసు కున్నారు. అనంతరం వార్డున్ నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకు న్నారు. విష్ణుకు జ్వరం రావడంతో వైద్య చికిత్స చేయించి తండ్రి ద్వారా ఇంటికి పంపించామని వార్డెన్ ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే బాలరాజుకు వివరించారు. అనంతరం బాలరాజు మరుగుదొడ్లను, తాగునీటి ట్యాంక ులను, వసతి గృహాన్ని కలయతిరిగి పరిశీలించారు. అలాగే విద్యార్థులకు ఉపయోగించే కూరగాయల నాణ్యతను స్టోర్ రూమ్ లోకి వెళ్లి పరిశీలి ంచారు. విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం పక్కనే ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని సందర్శించి 10వ తరగతి విద్యార్థులు చదువుతున్న గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. రానున్న 10వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. రాత్రి సమయంలో ఉండవలసిన ఉపాధ్యాయులు, వార్డెన్ లేకపోవడంతో ఆగ్ర హం వ్యక్తం చేశారు. అనారోగ్యం కారణం చేత ఇంటికి వెళ్లినట్లు వాచ్ మెన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహి ంచేది లేదని ఎమ్మెల్యే బాలరాజు హెచ్చరించారు. ఈ సందర్భంగా బాల రాజు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతుల నిమిత్తం ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని జీలుగుమిల్లి వసతి గృహానికి 5.40 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. వాటితో వసతి గృహానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ విద్యా బుద్ధులు నేర్పాలని వార్డెన్‌ను ఆదేశించారు.

# గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తికి అభినందనల వెల్లువ





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తిని ముదినేపల్లి ఎన్డీఏ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.విజయవాడలో లారీ ఓనర్స్ అసోసి యేషన్ ఫంక్షన్ హాల్‌లో ప్రమాణస్వీకారం అనంతరం ముదినేపల్లి మండలం శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వర రావు ,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు , రాష్ట్ర టిడిపి కార్యదర్శి కొత్త నాగేంద్రబాబు,కేడిసిసి మాజీ డైరెక్టర్ బొర్రా చలమయ్య ,వంగపండు నాగవెంకటకుమార్‌ప్రమాణ స్వీకారోత్సవంలో గురుమూర్తిని చాలువాలతో, మెమొంటోలు బహుకరించి అభినందించారు.

# హైందవ శంఖారావం సభకు ఎమ్మెల్యే బాలరాజుకు ఆహ్వానం

**- అందించిన బిజెపి నాయకులు తపన చౌదరి**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** జనవరి 5వ తేదీన విజయ వాడలో నిర్వహించే హైందవ శంఖారావం బహిరంగ సభకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజును ఆహ్వానించినట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన ఫౌండేషన్), విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ తెలిపారు. శుక్రవారం చిర్రి బాలరాజు నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించా మని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్,గిరిజన మోర్చా అధ్యక్షులు వంకా కాంచన మాల, పోలవరం బీజేపీ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ,జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, జీలుగుమిల్లి బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, కక్కిరాల అప్పారావు, రేపాక గోపాలరావు, నాలి శ్రీనివాస్, కక్కిరాల మురళి, వేదుల జనార్ధన్ రావు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా అవగాహనా కార్యక్రమాలు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**గంజాయి,నాటుసారా, డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ శాఖ ఆధ్వ ర్యం లో పాలకొల్లు పట్టణములో శ్రీ విశ్వ జూనియర్ కళాశాలలో గంజాయి ,ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో గంజాయి,ఇతర మాదకద్రవ్యాలు వలన మానవుల ఆరో గ్యం మరియు మానసిక స్థితిపై కలిగే కలిగే చెడు ప్రభావాలు, సమాజంపై అవి ఎటువంటి దుష్ప్రభావాలు కలిగిస్తున్నాయి, డ్రగ్స్ వ్యసనం ఏ విధంగా అలవడుతుంది, వాటి నుండి బయట పడాలంటే ఏమి చేయాలి,ఏ రకముల చికిత్సలు ఉన్నాయి,డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, తీసుకొచ్చిన చట్టాలు తదితర అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగిం చడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేశారు, ఈ కార్యక్రమ ంలో పాలకొల్లు ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ జి.రఘు,శ్రీ విశ్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల దుర్వ్యసనాలకు గురికాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఇటువంటి అవగాహన కార్యక్రమా లను నిర్వహిస్తున్నామని,అన్ని విద్యాసంస్థల్లోను ప్రిన్సిపాల్ అధ్యక్షతన, సీనియర్ ఫ్యాకల్టీ,విద్యార్థులుతో కలిపి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ కమిటీ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# హైందవ శంఖారావం సభకు పెద్ద సంఖ్యలో హిందువులు తరలి రావాలి

## – ఎంఎల్ఏ డాక్టర్ కామినేని శ్రీనివాస్

**గన్నవరం/కైకలూరు,మేజర్‌న్యూస్:** హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి కోరుతూ విశ్వ హిందూ పరిషత్ (వీహెచపీ) ఆధ్వర్యంలో జనవరి 5న విజయవాడలో చేపట్టిన హైందవ శంఖారావం భారీ బహిరంగ సభను హిందువులు భారీగా తరలివచ్చి జయప్రదంచేయాలి అని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం గన్నవరం సమీపంలోని ఆత్కూరు స్వర్ణభారతీ ట్రస్ట్‌లో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌ను విశ్వహిందూ పరిషత్ నాయకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి,హైందవ శంఖారావం ఏలూరు జిల్లా కన్వీనర్ కస్తూరి సూర్యప్రకాష్, హైందవ శంఖారావం జిల్లా కో కన్వీనర్ మేడిశెట్టి పాములు, జిల్లా నిధి సేకరణ ప్రముఖ్ కట్నేని కృష్ణ ప్రసాద్ కలసి హైందవ శంఖారావం సభ ఆహ్వాన పత్రికను అందజేయడంతోపాటు హైందవ శంఖారావం సభ ప్రధాన ఉద్దేశాలను వివరించి కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ



జనవరి 5న గన్నవరంలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం సభలో తాను తప్పనిసరిగా పాల్గొంటాను అని కైకలూరు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో హిందువులు సభకు హాజరయ్యేలా తన వంతు కృషి చేస్తానని విశ్వహిందూ పరిషత్ నాయకులకు హామీ ఇచ్చారు.

# ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు





## – బలమున్న టిసిలలో చేతులెత్తేసిన వైసిపి ?

**చాట్రాయి,మేజర్‌న్యూస్ :** సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలలో 18గ్రామ పంచాయతీలలో 19 సాగునీటి సంఘాలలో 16 ఏకగ్రీవం కాగా బూరుగూడెం గ్రామంలో. సూరమ్మ చెరువు బొల్లికుంట. సుబ్బన్న చెరువు సాగునీటి సంఘాల ఎన్నికలను వైసిపి నాయకులు ప్రతిష్టాత్మకంగా వైసీపీటీడీపీ రైతులు పోటాపోటిగా నామినేషన్‌లు. దాఖలు చేశారు 18టీసీలలో 13 అధికారుల సమక్షంలో వైసీపీ టిడిపి నామినేషన్ దాఖలు చేయగా. 12 వైసిపి. 1. టిడిపి. ఏకగ్రీవం సందర్భంలో ఎన్నికల అధికారుల ముందు టిడిపి నాయకులు నామినేషన్ పత్రాలు చించి వేయడంతో ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఎన్నిక వాయిదా వేసినట్టు ఎన్నికల అధికారి శిలం రమేష్ పేర్కొనడంతో మూడు చెరువుల సాగునీటి సంఘాలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది.

**-చేతులెత్తేసిన వైసిపి నాయకులు-** మండలంలో అనేక సాగునీటి సంఘాల ఆయకట్టు ఎన్నికల్లో అనేక టీసీలలో వైసిపి రైతులు ఓటు హక్కు వినియోగించుకుని కొన్ని టీసీలను కైవసం చేసుకునే అవకాశం ఉన్న. ఎక్కడ వైసిపి గ్రామ మండల స్థాయి నాయకులు. సాగునీటి సంఘాల ఎన్నికలలో వైసిపి సానుభూతి.రైతులను ప్రోత్సహించకపోవడం వారికి అండగా నిలబడి టిసీలను కైవసం చేసుకునే అవకాశం ఉన్న వైసీపీ నాయకులు మినకుండా ఉండిపోయినారు. గతంలో వైసీపీ ప్రభుత్వం. సహకార సంఘాలకు సాగునీటి సంఘాలకు ప్రభుత్వ పాఠశాలలకు ఏటువంటి ఎన్నికల జరపకుండా నచ్చిన మెచ్చిన వారికి నామినేటెడ్ కింద పదవులు రాతపూర్వకంగా పంచిపెట్టింది.

అప్పటి పదవులు పొందిన వైసీపీ నాయకులు. ఇప్పుడు ఎక్కడ కూడా మచ్చుకైనా పార్టీలో కనబడటం లేదు.నాడు నామినేట్ పదవులు ప్రజల అభిప్రాయం లేకుండా. నిరంకుశంగా పదవులు అనుభవించినారు. కష్టపడిన వైసీపీ.కార్యకర్తలకు గత ప్రభుత్వంలో న్యాయం జరగలేదు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో. అనేక నామినేట్ పదవులు ఆ పార్టీ నాయకులకు అందుతున్నాయని తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తలు న్యాయం జరుగుతుందని వైసీపీ ప్రభుత్వంలో తమకు న్యాయం జరగలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# గొరగనమూడి అభివృద్ధికి కృషి

## – సర్పంచ్ శివాజీ రాజుకు టిడిపి కండువా కప్పిన ఎమ్మెల్యే రఘురామ



**పాలకోడెరు,మేజర్‌న్యూస్:** గొరగనమూడి సర్పంచ్ గొట్టుముక్కల వెంకట శివరామరాజు( శివాజీ రాజు)శనివారం టిడిపిలో చేరారు. పెద్ద అమరం టిడిపి కార్యాలయంలో ఉండి ఎమ్మెల్యే, రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు శివాజీ రాజుకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రఘురాం కృష్ణంరాజు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయం ,ఆక్వా రైతులకు అండగా నిలబడ్డారని తెలిపారు. రఘురాం కృష్ణంరాజు సారధ్యంలో టిడిపిలోకి చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

రాబోయే రోజుల్లోఎమ్మెల్యే రఘురాం కృష్ణంరాజు వెంట నడుస్తామని చెప్పరు. గొరగనముడి అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ శివాజీ రాజు కోరారు.

దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో టిడిపి సీనియర్ నేతలు డాక్టర్ వేణుగోపాల్ రాజు,కే ఎస్ ఎన్ వర్మ పాలకోడేరు మండల ప్రధాన కార్యదర్శి ఇల్లా చిన్న సత్యనారాయణ (పండు) మండల రైతు ప్రధాన కార్యదర్శి దేనబోయిన వెంకటేశ్వర్లు నియోజవర్గ టిఎన్ఎస్ వైస్‌ప్రెసిడెంట్ ఇల్లా గోపీచంద్,టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు తమ్మిశెట్టి చక్రధర్‌రావు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి పంపన లక్ష్మణ్,కదలి వీరస్వామి,యూనిట్ ఇంచార్జ్ గోడి పెద్దరాజు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే 'మద్దిపాటి'



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని కొమ్మర గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు పిల్లలు భోజన సమయంలో వారితో పాటు కూర్చుని భోజనం ఎలా ఉంది అనిపిల్లలని అడిగి వండినా ఆహార పదార్థాలను స్వయంగా తిని రుచి చూశారు. ప్రభుత్వ నిర్దేశించిన ప్రమాణాలు పాటించి రుచికరమైన ఆహారం అందించాలని అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరాస్వామి చౌదరి, మటపర్తి రూపేష్ కుమార్, భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ విల్సన్, స్థానిక ఎస్సై సుధీర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'దేశం' నేత నాయుడును మర్యాదపూర్వకంగా కలసిన నీటి సంఘాల అధ్యక్షులు





**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** సాగునీటి సంఘాలు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,డైరెక్టర్లకు శనివారం ఎన్నికలు జరిగాయి. కొన్ని ఏకగ్రీవం కాగా కొన్నింటిలో పోటీపడ్డారు. మొగల్తూరు సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కదలి మోహనరావు, నర్సాపురం అధ్యక్షులుగా ఎన్నికైన పెదపాటి శాంతరాజు, రుస్తుం బాధ సాగునీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన అందే రామకృష్ణ తదితరులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన నివాసంలో వీరందరూ కలిసి పుష్ప గుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా నాయుడు వారికి స్వీట్లు తినిపించారు. రాబోయే కాలంలో సాగునీటి సంఘాల ద్వారా పంట కాలవ గట్లను బలోపేతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో గొంది సర్పంచ్ అంజి బాబు, ఎర్రంశెట్టి నాగేశ్వరరావు, పెదపాటి ప్రసాద్, కొప్పు రెడ్డి నాగు, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న జనసేన వీర మహిళకు అండగా బర్మా ఫణి బాబు



**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు పట్టణంలోని 2వ వార్డుకు చెందిన జనసేన పార్టీ వీర మహిళ శావ విజయ శ్రీ దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త బర్మా ఫణి బాబు వీర మహిళ ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జనసేన పార్టీలో కష్టపడి పనిచేసిన విజయశ్రీ త్వరగా కోలుకుని పత్తి కార్యక్రమాలలో మరల చురుగ్గా పాల్గొనాలని బర్మా ఫణి బాబు ఆకాంక్షించారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కూటమి నాయకులు



**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :** మండలంలో పల్లెల్లో మట్టి రోడ్ల రూపురేఖలు మారుతున్నాయి. ఎమ్ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అందుకు అనుగుణంగా మండల కూటమి నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని కుక్కునూరు పంచాయతీలోని కళాశాల రోడ్డులోని సీసీరోడ్డు నిర్మాణ పనులు శనివారం ప్రారంబించారు. గత ప్రభుత్వ పాలనలో నోచుకోని రోడ్డు నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వము వచ్చిన ఆరు నెలలలో మండలంలోని మారుమల పల్లెలో సైతం అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఇలా వేగవంతంగా అభివృద్ధి పనులు ప్రారంభం అవ్వడం శుభ పరిణామం అని రానున్న కాలంలో ఎమ్మెల్యే చిర్రి బలరాజు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్,ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని కూటమి ప్రభుత్వం అంటే అభివృద్ధి,అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వం అని నిరూపిస్తామని అదేవిధంగా ఈ రోడ్డు నిర్మాణానికి ముందు ఈ రహదారి గుండా స్థానిక కేజీబీవీ స్కూలు, వ్యవసాయ కార్యాలయం, ఎంఈఓ ఆఫీస్, జూనియర్ కాలేజ్,విద్యుత్ కార్యాలయం, కిష్టరం గ్రామం ఉన్నందున ఈ రోడ్డు వాళ్ల అందరికి ఉపయోగంకరం అని దీనిని దృష్టిలో పెట్టుకొని ఈరోజు ఈ రోడ్డు సీసీ నిర్మాణం చేపట్టామని కుక్కునూరు మండల టిడిపి అధ్యక్షులు నాగేశ్వరరావు తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని ఉప్పేరు, అమరవరం,కొండపల్లి,దాచారం పంచాయతీల లో సిసి రోడ్ల నిర్మాణం జరిగింది. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో భిన్నమైన అభివృద్ధి చేసీ చూపిస్తామని జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు,జనసేన పార్టీ అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్,టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ కుచ్చర్లపాటి రమణరాజు, పులిశ్రీనివాసరావు జనసేనమండల ఉపాధ్య క్షులు మంత్రి గోపాలకృష్ణ,మొదుంపరపు వెంకన్నబాబు, సీతారామయ్య ,గంధం నాగరాజు, టీడీపీ నాయకులు మధుర వెంకటరమణ,బొల్లి కృష్ణార్జున, కరేటిఅప్పారావు, నరుకుల్లా సత్యనారాయణ, సత్యనారాయణ సరిహద్దు,సుర్ల సూర్యం,ముప్పాల సుబ్బారావు, మడకం నాగేశ్వరరావు , పుప్పాల వాసు, సురేష్, నాగేశ్వర రావు, నరేంద్ర రాజు,మాచర్ల రమణ య్య,ఈశ్వరమ్మ, అంగిరేకులబాలాజీ, రామ్‌శెట్టిమోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల ఉత్తమ నాయకత్వ శిక్షణా కార్యక్రమం




**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఉపాధ్యా యులకు ఉత్తమ నాయకత్వ శిక్షణ ద్వారా, పాఠశాల విద్యను బలోపేతం చేసి, తద్వారా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి సాధిం చాలనే లక్ష్యంతో, మండల ంలోని తోటపల్లి గ్రామంలో గల హీల్ పారడైజ్ ఆవర ణలో సోమవారం నుండి ఆరు రోజుల పాటు రెసిడె న్షియల్ పద్ధతిలో నిర్వహిం చబడిన శిక్షణా కార్యక్రమం శనివారం సాయంత్రం ముగిసింది. ఆరోగ్యకరమైన వాతావ రణంలో 24 గంటల వైద్యుల అందుబాటులో శిక్షణ ఏర్పాట్లు జరిగినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమ ముగింపు సందర్భముగా శిక్షణ పొందిన ఉపాధ్యాయ బృందం తరపున రూ. 1,54,367లతో పాటు మరికొంత మంది ప్రతినిధులు సమాకూర్చిన విరాళముతో కలిపి సుమారు రెండు లక్షల రూపాయలను హీల్ సంస్థ వ్యవస్థపక అధ్యక్షులు డా.కోనేరు సత్య ప్రసాద్‌కు ప్రతినిధులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్న, ఈ శిక్షణా కార్యక్రమ ముగింపు సమావేశంలో హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, కృష్ణా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆర్.శ్యామ్ సుందరరావు, అగిరిపల్లి ఎం. ఈ.ఓ. కె.2 ఆనంద్ కుమార్, ,మాస్టర్ ఫెసిలిటటర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్




**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐ అండ్ ఎంఎల్ విభాగం,ఐఈటి ఆధ్వర్యంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ పై రెండు రోజులువర్క్ షాప్ నిర్వహించారు.ముంబయి చెందిన డేటా ఇంజనీర్ టాటా క్రోమ కంపెనీ రీ సోర్స్ పర్సన్ విమల్ చాబే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణను ఇచ్చారు. కళాశాల చైర్మన్ కె.వి.సత్యనారాయణ,ట్రెజరర్ కే.వెంకటే శ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎస్.సురేష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఏ గోపీచంద్ ,ఏఐ అండ్ ఎంఎల్ విభాగాధిపతి బొమ్మ రామకృష్ణ, జి.బి. క్రిస్టిన, ఐఈటి ఫ్యాకల్టీ అడ్వైసర్ విభాగ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కపీ బంధనం వేడుక

### – హనుమాన్ మాల ధారణ స్వాములు ఇరుముడి యాత్ర



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** జీలుగుమిల్లిలో కొలువైఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ మాల ధారణ స్వాముల కపీ బంధనం వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు.శనివారం వేద పండితులు చిరంజీవి శర్మ, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ స్వాములు ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో హనుమాన్ భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది జై శ్రీరామ్ జై జై హనుమాన్ నినాదాలతో గ్రామమంతా మారు మ్రోగింది. స్వాముల మాల ధారణ కార్యక్రమంతో ఆద్యాంతం గ్రామానికి పండగ శోభ వచ్చింది. అనంతరం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. హనుమాన్ స్వాములు గ్రామంలోని వీధులలో ఊరేగింపు బయలుదేరి గ్రామంలో ఉన్న అన్ని దేవతామూర్తులను దర్శించుకుని శ్రీమద్ది ఆంజనేయస్వామి ఆలయానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలాధర్మరాజు, సుంకవల్లి సాయికృష్ణ, కొప్పుల అన్నవరం, కక్కిరాల అప్పారావు,రేపాక గోపాలరావు బిజెపి జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాద్, కొండపల్లి దుర్గాప్రసాద్ సూర్యనారాయణ, చందర్రావు, కక్కిరాల మురళి, వేదుల జనార్దన్‌రావు పరిసర గ్రామాల ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల అధ్యక్షులను అభినందించిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలలో గెలుపొందిన వారిని రాష్ట్ర ప్రభుత్వవిప్ బొమ్మిడి నాయకర్ అభినందించారు.జరిగిన కొప్పర్రు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా కత్తుల శ్రీనివాస్, నర్సాపురం అధ్యక్షులుగా పెదపాటి శాంతరాజు, రుస్తుంబాధ అధ్యక్షులుగా అందే రామకృష్ణ,రామన్నపాలెం అధ్యక్షులుగా గుబ్బల మార్రజు, వేములదివి అధ్యక్షులుగా అడ్డాల శ్రీనివాస రావు, మొగల్తూరుఅధ్యక్షుడిగా కడలి మోహనరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన నీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ,డైరెక్టర్లు కార్యవర్గం సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా స్థానిక జనసేన కార్యాలయంలో నాయకర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన,టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భరత్ కుమార్‌కు గద్దర్ జాతీయ పురస్కారం



**పి.గన్నవరం/పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చవ్వాకుల. వి.ఆర్. భరత్ కుమార్‌కు ప్రజా యుద్ధనౌక గద్దర్ జాతీయ సేవా పురస్కారం అందజేసిన గద్దర్ కుమార్తె,తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్, డాక్టర్ వెన్నెల గద్దర్, డాక్టర్, బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో మమత స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు కోరుకొండ. జాన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం అవగాహన సదస్సు ముగింపు సభలో సామాజిక సేవా రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న సేవమూర్తులను సత్కరించారు. ఈ సదస్సులో స్థానిక శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, జడ్పీటీసీ సాక ప్రసన్న కుమార్, సమాజ సేవకులు, మనం ఫౌండేషన్ చైర్మన్ కె.చక్రవర్తి, మల్లాది ప్రసాద్, రక్త దాత, మోటివేటర్, వరంగల్ జిల్లా పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్), బహుజన్ న్యూస్ రిపోర్టర్, బి.శ్రీనివాస్ (ఆదోని),హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ, ప్రెసిడెంట్ పొలాబత్తిన. శ్రీనివాసరావు, గ్రంధాలయం సంస్థ ఉద్యోగి మోర్ల శ్రీనివాసరావు, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగిని, కటికతల జయమణి, దళిత నాయకులు కోరుకొండ. చిరంజీవి, బహుజనకళా మండలి గాయకులు, పాటలతూటా, అతవ ఉదయభాస్కర్, గొండయ్య, అప్పారావు,శివలీల, సాక. రాజు, డి.వెంకటేష్, కర్రి.మురళీ శ్రీనివాస రెడ్డి, పీతల. జ్ఞాన రాజు, నక్క. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండుగొలనులో వైభవంగా దత్తాత్రేయ జయంతి : దివ్యాంగులకు వితరణ



**భీమడోలు,మేజర్‌న్యూస్:** గుండుగొలను గ్రామంలో శ్రీవిఘ్నేశ్వర దివ్యాంగుల సేవాసమితి భవనంలో శనివారం దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన 60మంది దివ్యాంగులకు దాత దాట్ల రామకృ ష్ణంరాజు ఆర్థిక సాయంతో సన్నబియ్యం, పండ్లు అదేవిధంగా 200మంది స్థానికులు అన్నసమారాధన నిర్వహించారు. సేవాస మితి సభ్యులను దాతను సత్కరించారు. దాతల సహకారంతోనే తమ సంస్థ దివ్యాంగులకు వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పేరిచర్ల శ్యామలరాజు, గేదెల శ్రీను, అరసంకెల సోములు, రావి గంగరాజు, నంబూరి సుబ్బారాజు, ఇందుకూరి రామరాజు, నంబూరి హరిరాజు, నడింపల్లి శ్రీనివాస రాజు, పొత్తూరి రామరాజు, పాకలపాటి రామారాజు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా టీ.నర్సాపురం సాగునీటి సంఘం ఎన్నిక





**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** టీ.నర్సాపురం నీటి సంఘ డైరెక్టర్, అధ్యక్ష, ఉపాధ్యాయులను ఏకగ్రీవంగా రైతులు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొనకళ్ళ మోహన్ కుమార్,ఉపాధ్యక్షులుగా సాయిల శ్రీను,డైరెక్టర్లు గాయామ కొండబాబు,బొడ్డపాటి నాగరాజు,లింగారెడ్డి శ్రీను,పల్లగాని బాబురావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు.నూతన అధ్యక్షులుమోహన్ కుమార్ మాట్లాడుతూ నాకు ఈ పదవి అప్పగించినన పెద్దలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని,అందరిసహాయ, సలహా, సూచనలతో రైతాంగానికిఉపయోగపడేలా సేవలు అందిస్తానని,నా మీద నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన ప్రతి ఒక్క రైతుకు పేరుపేరునా ధన్య వాదాలు తెలుపుతున్నానని అన్నారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రద్ధతో రైతులకు ఉపయోగపడేలా పనులు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోంబాబు, జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు, చాట్రాతి యుగంధర్, చింతలపూడి నవీన్,కొండపల్లి రవి,కొల్లి మురళి,సందేపుడి సాయి ప్రభాకర్, రమేష్,పేరం రాంబాబు, అద్దంకి జగ్గారావు,పెద్దిన సత్యనారాయణ,కె.వెంకట్రావుతోపాటు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 437 కేసులు పరిష్కారం

**నరసాపురం,మేజర్‌న్యూస్:** స్థానిక కోర్ట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 437 కేసులు పరిష్కరించినట్లు నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,10వ అదనపు జిల్లా జడ్జి పి.విజయ దుర్గ తెలిపారు. ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రభావం, వల్లనే అయా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు రాజీ చేయడం జరిగిందన్నారు. మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు ఇంతకుముందులా ఏలూరు జిల్లా కోర్ట్ కి వెళ్లకుండా ఇక్కడ నుండే మైక్రోసాఫ్ట్ టీమ్ యాప్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో మాట్లాడి రాజీ చేసుకోవడం విశేషంఅన్నారు. ప్యానల్ లాయర్స్ పారా లీగల్ వాలంటీర్లు, మీడియా సహకరించడం వల్లనే ఈ సారి ఎక్కువ కేసులు రాజీ చేసినట్లు తెలిపారు.ఈ అదాలత్‌లో సివిల్ కేసులు23, ఎం.వి. ఒ.పి కేసులు.1, కుటుంబ తగాదాలు.5 నర్సాపురం టౌన్, రూరల్, మొగల్తూరు, యలమంచిలి పోలీస్ స్టేషన్ లకు సంభందించిన క్రిమినల్ కేసులు -65, ఎక్సైజ్ కేసులు35,చెక్ బౌన్స్ కేసులు -12 బి ఎస్ఎన్ఎల్-2 కేసులు , బరోడా బ్యాంక్ కేసులు..1 , బెంచ్ కోర్ట్ కేసులు 293 మొత్తం 437 కేసులను ఉభయ పార్టీల కోరిక మేరకు రాజి చేసినట్లు జిల్లా న్యాయమూర్తి పి.విజయ దుర్గ పత్రికలకు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను 3 బెంచ్ లుగా ఏర్పాటుచేశారు. బెంచ్




అధికారులుగా న్యాయమూర్తులు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి.గంగ రాజు, అదనపు.సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె.శ్రీనివాస్,సభ్యులుగా బి ప్రగతి,కె.స్వర్ణ,జి.సత్యనారాయణ,బెంచ్ సభ్యులుగా వ్యవహరించారు. డి.ఎస్.పి.శ్రీ వేద,పోలీస్‌అధికారులు,సీనియర్ జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.మొత్తం కోటి ముప్పై లక్షల ఎనభై వేల రూపా యలకు అవార్డులను జారీ చేసినట్లు 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ ఈ సందర్భంగా తెలిపారు.

# ఎన్.ఆర్.వి. కళాశాలలో జాతీయస్థాయి 24గంటల హాకథాన్ 4.0.కార్యక్రమం

**- చైర్మన్ ఆర్.వెంకట్రావు**



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి పోతవర్పాడు గ్రామ సమీంపంలో ఉన్న ఎన్.ఆర్ ఐ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో ఈనెల 5 జరిగిన జాతీయస్థాయి 24 గంటల హాకథాన్ ఓఓ కోట్మన్ ఐటి సొల్యూషన్స్ (ప్రైవేట్‌లిమిటెడ్ విజయవాడ) సహకారంతో ప్రారంభించ బడిన ఈవెంట్‌కు 175 ప్రే స్పందన లభించింది.ఈ సందర్భంగా శనివారం ఆర్.ఐ.గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఆర్.వెంకట్రావు విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ అవిష్కరణ నిజమైన పట్టుదల,హద్దులు దాటి,ఆలోచించే ధైర్యసాహసాలలో ఉంటుందని,సవాళ్ళను అవకాశాలుగా స్వీకరించాలని నేను మీఅందరిని కోనచున్నానని అన్నారు. డి.సునీత మాట్లాడుతూ సాంకేతికత అనేది సమస్యలకు,పరిష్కారాలను రూపొందించ టానికి ఒక సాధనం,విద్యార్థ్యం సామర్థాన్ని ప్రదర్శించేందుకు ఈ హారతాద్ వేదిత అని తెలియజేసారు. కంప్యూటర్ సైన్స్ డీన్ డా,కె.వి.సాంబశివరావు మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను వృత్తి నైపుణ్యాలను ఉపయోగించి, సమాజానికి ,దేశానికి ఉపయోగపడే పరిష్కారాలు సూపాలని సూచించారు. సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహసవస్థాపకుడు కె.సాకే రెడ్డి మాట్లాచూ అల్లెఫిసియల్ ఇంటిలిజెన్స్ మెషిన్ లెర్నింగ్,ఐఓటి వంటి మైన్ల భవిష్యత్తులో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటాయని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ జి.సాంబశివరావు మాట్లాడుతూ స్రృష్టి కృషి ,సృజనాత్మకత ఆవిష్కరణలు నూతన బంగురాలను అభివృద్ధి చేయడంలో విద్యార్థులకు ఉపయోగ పడుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.నాగ భాస్కర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఏర్పాట్లను అన్ని విధాలా సమకూర్చా మని,ఇటువంటి కార్యక్రమాలు మరెన్ని నిర్వహిస్తామని,తద్వారా విద్యార్థుల వైపుణ్యాలను మెరుగుపరుస్తామని తెలిపారు.

న్యాయ నిర్ణేతలు విద్యార్థుల ఆవిష్కరణలను పరిశీలించి,మొదటి బహుమతి. శ్రీకాంత్ టీమ్. ఆర్.వి.ఆర్.అండ్ జె.వి.కళాశాల, గుంటూరు,రెండవ బహుమతులను షేక్ పాసియా టీమ్,ఎన్.ఆర్.ఐ.టి పోతవరప్పాడు.కుమారమౌనిక టీమ్,అమరావతి విద్యార్థులకు వెరసి రూ.70వేలు నగదురూపంలో బహుకరించడం జరిగిందని, ఉత్తమమైన ఆవిష్కరణలను బహుకరించారు.ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** సాగునీటి సంఘాల ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల్లో 127 ఎన్నికవ్వగా 5 చోట్ల నామినేషన్లు దాఖలు కాలేదని మండల తహసిల్దార్ పి చలపతిరావు తెలిపారు. మండలంలోని 22 చెరువులకు గాను 132 టీసీలు ఉండగా 127 ఏకగ్రీవం అయినట్లు చెప్పారు. జైనవారిగూడెంలోని సీతారామ నగరం చిన్న ట్యాంకు, నిమ్మలగూడెంలోని ఊట కాలువ ట్యాంకు, దొరమామిడి లోని అరుసుల కాలవ ట్యాంకు, బుసరాజు పల్లిలోని 2 తాళ్ల ట్యాంకులకు వాటర్లు హాజరు కాలేదని ఆయన తెలిపారు. మండలంలోని లక్ష్ముడు గూడెం దేశాల వారికట్టు ట్యాంక్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తమకు తెలియదని పలువురు రైతులు ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా కార్తీక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు డిప్యూటీ తాహసిల్దార్ పాయం రమేష్, వీఆర్వో మూర్తి తదితరులున్నారు.

## ప్రశాంతంగా 3 నీటి సంఘాల ఎన్నికలు



**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** పాలకోడేరు మండలంలో మోగల్లు, శృంగవృక్షం,పాలకోడేరు నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా శనివారం ముగిసాయి అధ్యక్షా ,ఉపాధ్యక్ష ఎన్నిక ఏకాగ్రీవంగ ఎన్నికవడం పట్ల నాయకులు రైతులు హార్షం వ్యక్తం చేసారు పాలకోడేరు కు సంబంధించి నీటి సంఘ అధ్యక్షులుగా కొత్తపల్లి ఏడుకొండలు రాజు ఉపాధ్యక్షులుగా కఠారి నవీన్ ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు మొగల్లుకు సంబంధించి నీటి సంఘ అధ్యక్షులు కొత్తపల్లి సూర్యనారాయణ రాజు ఉపాధ్యక్షులకు స్కిన్నెరాపురం గ్రామానికి చెందిన బొక్క రామకృష్ణను ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది శృంగవృక్షానికి సంబంధించిన నీటి సంఘ అధ్యక్షులు బేతపూడి గ్రామానికి చెందిన చిడె కృష్ణవేణి తొందురు గ్రామానికి చెందిన చిడి వెంకటకృష్ణ రావు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ ఏకగ్రీవా ఎన్నికకు సహకరించిన రైతులకు కూటమి ప్రభుత్వం నాయకులకు అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్‌లు కృతజ్ఞతలు తెలిపారు

## 16న శివునికి అన్నాభిషేకం

పెనుగొండ,మేజర్‌న్యూస్: పెనుగొండ శ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 16న ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ ఉమా ఏకాంబరేశ్వర స్వామి వారికి అన్నాభిషేకం జరుగునని ఆలయ అర్చకులు సూరిబాబు తెలిపారు. మరిన్ని వివరాలకు 9542181814 (వాట్సప్) నెంబర్లో సంప్రదించాలన్నారు

## సాగునీటి సంఘాల ఎన్నికలను పర్యవేక్షించిన జెసి



కాళ్ళ,మేజర్‌స్యూస్ : సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించిన జిల్లా జాయిట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. శనివారం కాళ్ల మండలంలోని సీసాలి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సాగునీటి సంఘాల ఎన్నికల కేంద్రాన్ని జిల్లా జాయిట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తిచేయాలని, అలసత్వం వహించరాదన్నారు. ఈసందర్భంలో తహసిల్దార్ జి.సుందర్ సింగ్, ఇరిగేషన్‌డిఈపిఎల్‌వి వి.సత్యనారాయణ మూర్తి, ఆర్ఐ కె .లక్ష్మీ కిరణ్, తదితరులు ఉన్నారు.

# శ్రీ విష్ణులో పరిశ్రమల అవసరాలపై విద్యార్థులకు అవగాహన





**భీమవరం,మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.వి.రాజు ఫౌండేషన్ ,శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు వారం రోజులు నిర్వహించిన ఇండస్ట్రీ అకాడెమియా ప్రాక్టీసెస్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ అను వర్క్ షాప్ 14వ తేదీతో ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.మంగం వేణు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.యం వేణు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు పరిశ్రమ అవసరాలను అర్థం చేసుకోవడానికి,తమ నైపుణ్యాలను మెరుగు పరచుకోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి' అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి దోహదపడుతుం దని, పరిశ్రమలో అనుభవజ్ఞుల నుంచి విద్యార్థులు పొందిన అవగాహన వారి కెరీర్ అభివృద్ధికి మార్గదర్శకంగా ఉంటుంది అని పేర్కొన్నారు. అంజని టెక్, సాగర్ సిమెంట్స్, వీరా కాంక్రీట్, అల్ట్రాటెక్, యూకాన్, పాసిబిల్ట్, జిందాల్ పంతర్, పద్మప్రియ ఇన్ఫ్రాస్ట్రక్చర్,గాయత్రి అసోసియేట్స్,స్ట్రెజ్సా వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ సివిల్ డా.కె.విజయ్,మాట్లాడుతూ ఈ వర్క్షాప్ ద్వారా విద్యార్థులు బీమ్‌లు, కాలమ్‌లు వివిధ లోడ్ల కింద ఎలా పనిచేస్తాయో,సాగర్ సిమెంట్ ఆధ్వర్యంలో ఎం 70 గ్రేడ్ కాంక్రీట్ ప్రాక్టికల్ కాంక్రీట్ టెక్నాలజీ ల్యాబ్‌లో విద్యార్థులకు లైవ్ హాండ్స్ ఆన్ సెషన్ ఇచ్చారని అని పేర్కొన్నారు. సివిల్ విద్యార్థులకు ఇంటర్న్షిప్ ,జాబ్ ఆపర్చునిటీస్ 6 కంపెనీల ఎంఓయు ద్వారా రాబోతున్నాయని కె.ఎస్ సాయి కుమార్, కోఆర్డినేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమనికి వి.వి. ఎస్.శర్మ, షేక్.అలిష, కె.ఎస్.సాయి కుమార్ కోఆర్డినేటర్గా వ్యవహరించారు. ఈకార్యక్రమం విజయవంతంగా పూర్తవడంలో కళాశాల సిబ్బంది,విద్యార్థుల కృషి ప్రశంసనీయమైనది.

# జాతీయ లోక్ అదాలత్‌లో 608 కేసులు రాజీ



భీమవరం,మేజర్ న్యూస్ : రాష్ట్ర ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్,3వ అదనపు జిల్లా జడ్జి ఎం.ఎ. సోమశేఖర్ అధ్యక్షతన భీమవరం కోర్టుల ప్రాంగణంలో సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారం నిమిత్తం శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల రాజీకి 4 బెంచ్‌లు ఏర్పాటు చేసారు. ప్రిసైడింగ్ న్యాయమూర్తులుగా ఎం.ఎ.సోమశేఖర్‌తో పాటు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి డా.బి.లక్ష్మి నారాయణ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి. సురేష్ బాబు,2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ డి.ధనరాజు వ్యవహరించారు. సభ్యులుగా న్యాయవాదులు కె.గోపాలకృష్ణం రాజు,టి.గంగరాజు,పి.జయకుమార్, సంఘ సేవకులు వి.కరుణాకర రావు పాల్గొన్నారు.

శనివారం జాతీయ లోక్ అదాలత్‌లో 17 సివిల్ కేసులు, 233 క్రిమినల్ కేసులు, 96 ఎక్సైజ్ కేసులు, బ్యాంకు బిఎస్ఎన్ఎల్ మొండి బాకీ కేసులు 10, బెంచ్ కోర్టు కేసులు 252 మొత్తం 608 కేసులు రాజీ చేసారు. మొత్తం కేసుల విలువ సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయలు. ఎక్సైజ్ కేసుల్లో సుమారు 5,20,550 రూపాయలు కాంపౌండ్ ఫీజు కట్టించుకున్నారు. ఒక దొంగతనం కేసులో రాజీ చేసి రికవరీ బంగారం 38 గ్రాములు ఫిర్యాదిదారుకు ఇప్పించారు.

# తాగునీటి సంఘాలు అన్నీ కూటమీ వర్గీయులకే



**పెదవేగి, మేజర్ న్యూస్:** పెదవేగి మండలంలో సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. మండలంలో మొత్తం 17 సాగునీటటి సంఘాలు ఉండగా, అన్నీకూడా ఏకగ్రీమే అయ్యాయి. ఈ మొత్తం కూడా కూటమి సభ్యుల ఖాతాలోనే జమ కావడం గమనార్హం. కొన్నిచోట్ల నామినేషన్ వేయడానికికూడా అభ్యర్థులు కరువయ్యారు. పార్టీ నేతలే ఓటర్ల జాబితాలో పేర్లను చూసి, తమకు అనుకూలురైన రైతులను అప్పటకప్పుడు తీసుకొచ్చి వారితో నామినేషన్లు వేయించారు. కాగా ఎక్కడా కూడా రెండో నామినేషన్ అనేది " చేయకపోవడంతో ఎన్నిక ప్రక్రియ లాంఛనమే అయ్యింది. ఈ మొత్తంకూడా కూటమి సభ్యుల ఖాతాలోనే చేరాయి. అన్నిచోట్లా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. సాగునీటి సంఘాల సభ్యులుగా ఎన్నికైన వారిని కూటమి నాయకులు పూలదండలు వేసి, అభినందించారు. పెదవేగి తహసీల్దారు ఎసీ భ్రమరాంబ, ఇరిగేషన్ ఏఈ గాయత్రీదేవి ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించారు.

# 17 నుండి ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంప్‌లు

## - సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగరాణి పిలుపు



**భీమవరం,మేజర్ న్యూస్ :** డిసెంబర్ 17 నుండి 20 వరకు మరల డిసెంబర్ 26 నుండి 28 వరకు వారం రోజులు పాటు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక క్యాంపుల్లో 0 -6 సంవత్సరం పిల్లలందరికీ కొత్త ఆధార్ కార్డు నమోదు, బయోమిక్ అబ్రహం బయోమెట్రిక్ అప్డేట్, మెన్డేటరీ బయోమెట్రిక్ అప్డేట్లను చెప్పడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మొత్తం 90 ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీ కమిషనర్లు అంగన్వాడీ కేంద్రాలవారీగా షెడ్యూల్ తయారు చేసి ఆధార్ క్యాంప్ ల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రూరల్ మండలాలవారీగా ఆచంట -2, ఆకువీడు -2, అత్తిలి -3, భీమవరం -6, యలమంచిలి -4, గణపవరం -5, ఇరగవరం -3, కాళ్ల -4, మొగల్తూరు -4, నరసాపురం -3, పాలకొల్లు -4, పాలకోడేరు -3, పెంటపాడు - 2, పెనుగొండ -3, పెనుమంట్ర -3, పోడూరు - 4, తాడేపల్లిగూడెం -4, తణుకు -2, ఉండి -3, వీరవాసరం -4 గ్రామాలలో, పట్టణాల వారీగా భీమవరం -4, నరసాపురం -4, పాలకొల్లు -3, తాడేపల్లిగూడెం -3, తణుకు -6 వార్డులలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులను అంగన్వాడి కేంద్రములలో పిల్లలు అందరూ సద్వినియోగం చేసుకొని కొత్త ఆధార్ కార్డు నమోదులు మరియు డేటా అప్డేట్ చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నేడు మాలలంతా 'చలో గుంటూరు'కు తరలి రావాలి



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చుని చేసిన సూచనను వ్యతిరేకిస్తూ ఈనెల 15వ తేదీ ఆదివారం ఛలో గుంటూరు' కార్యక్రమానికి తరలి వెళ్తున్నామని మాల సంఘాల ఫెడరేషన్ (ఎం ఎస్ ఎఫ్) ఏలూరు జిల్లా నాయకులు తెలియజేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 గురించి భారత పార్లమెంటులో చర్చ జరగకుండా, రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా సుప్రీంకోర్టు సూచన చేయడం విచారకరం అన్నారు. దీనిని ఖండిస్తూ 15వ తేదీన గుంటూరు జిల్లా నల్లపాడులో జరిగే హలో మాల - చలో గుంటూరు భారీ సభకు లక్షలాదిగా తరలిరావాలని పత్రికాముఖంగా కోరుతున్నామన్నారు. ఎస్సీలలో అత్యధికంగా మాలలు ఉన్నారని తెలియజేశారు. మాలలను అణిచివేయాలని చూస్తే తిప్పి కొట్టడానికి మాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. మాలలంటే మేధావులు,యోధులు, సంఘసంస్కర్తలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెండెం సంతోష్ కుమార్, డాక్టర్ ఎన్ఏడి పాల్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి సిహెచ్ సంజీవ్, పళ్లెం ప్రసాద్, దాసరి రమేష్,దాసరి ఆంజనేయులు, అలగ రవికుమార్, మెండెం ఆనంద్, పాము శామ్యూల్, ఎరికపాటి విజయ్, కాపుదాసి రవి పాల్గొన్నారు.

# మద్యం గొలుసు దుకాణం నిర్వాహకుడి అరెస్టు



**భీమవరం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా మద్య నిషేధ,ఆబ్కారీ అధికారి ఆర్.ఎస్. కుమరేశ్వరణ్ ఆదేశాలు మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి. ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భీమవరం ఈ ఎస్ టి ఎఫ్ టీం దాడులు నిర్వహించింది. పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో జరిపిన దాడులలో గన్నాబత్తుల నాగేశ్వర శ్రీనివాస్ అనే గొలుసు దుకాణం నిర్వాహకుడిని అరెస్టు చేసి అతని వద్దనుండి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. ఆ వ్యక్తిపై తణుకు ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినదని,కేసు దర్యాప్తులో ఉందని వివరించారు. ఈ దాడులలో సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. రమాదేవి, సిబ్బంది శ్రీనివాసరావు, సురేష్ రాజు, వై.సీ. శ్రీనివాసరావు, శ్రీకాంత్, సందీప్, గణేష్ పాల్గొన్నారు.

# తనపై ఆరోపణలు అవాస్తవం : సర్పంచ్ బొల్లా శ్రీనివాస్



**పాలకోడేరు,మేజర్ న్యూస్ :** విస్సాకోడేరు గ్రామ సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ శనివారం గ్రామంలోని శివాలయం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఎస్ రాంబాబు అనే వ్యక్తి తనపై చేసిన ఆరోపణలు అవస్తామని అన్నారు. సర్పంచ్ గా గ్రామంలో తాను చేసిన అభివృద్ధి పనులు అన్ని రికార్డులుగా ఉన్నాయని తెలిపారు. తనపై ఆరోపనులు చేస్తే సహించేది లేదని,వాట్సాప్ గ్రూపులో వస్తున్న వార్తలు వాస్తవాలు కాదని అన్నారు.

ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఎస్పీ ఎమ్ ఎల్ ఏ రఘురామకృష్ణ రాజు దృష్టికి తీసుకుని వెళ్ళామని అన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు రాంబాబు అనే వ్యక్తి తప్పుడు రాతలు మానుకోకపోతే రాష్ట్ర స్థాయిలోనే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,985 పెండింగ్ కేసులు రాజీ

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా శనివారం 2024 సంవత్సరములో 4వ జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి పురుషోత్తమ కుమార్ తెలిపారు. రాత్రి 7 గంటల వరకు 4,985 పెండింగ్ కేసులను రాజీ చేసినట్లు ఇందులో 323 సివిల్ కేసులను, 4,662 క్రిమినల్ కేసులను,71 లిటిగేషన్ కేసులను రాజీ చేసినట్లుగా తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు సివిల్ కేసులు కుటుంబ వివాదా కేసులు వాహన ప్రమాదా కేసులను రాజీ చేసుకోవచ్చునని, గత నెల రోజుల నుండి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల పరిధిలో కక్ష దారులతో మధ్యవర్తిత్వ నిర్వహించామని,ఈ మధ్యవర్తిత్వం చక్కని ఫలితాలు ఇచ్చి ఎక్కువ కేసులను పరిష్కరించడానికి ఉపయోగపడిందని, భవిష్యత్తులో కూడా ఈ అవకాశాన్ని కక్షిధాలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 2వ అదనపు జిల్లా జడ్జి పి.మంగాకుమారి, 8వ ఆదనపు జిల్లా జడ్జి ఎం.సునీల్ కుమార్, ఫోక్సో కోర్ట్ స్పెషల్ జడ్జి యస్.సుమా సునంద, జిల్లా న్యాయ సేవాధికారిసంస్థ కార్యదర్శి కే రత్న ప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఐ శ్రీనివాసమూర్తి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె కె వి బులి కృష్ణ ఏలూరు భార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనె సీతారాం,ప్రభుత్వ న్యాయవాది బి.జె. రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు అబ్బినేని విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు అంతర్ జిల్లాల దొంగలు అరెస్ట్

**– 56 గ్రాముల బంగారం 700 గ్రాముల వెండి స్వాధీనం**




**కైకలూరు, మేజర్‌న్యూస్ :** ఇంటి దొంగతనాలకు పాల్పడే ముద్దాయిలను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 56 గ్రాముల బంగారము 700 గ్రాముల వెండిని స్వాధీనంవాటి విలువ సుమారు 4లక్షల రూపాయలు విలువ గల వస్తువులను స్వాధీనం చేసుకున్న కైకలూరు టౌన్ పోలీస్ సిబ్బంది. ఎస్సై డి.వెంకట కుమార్ రాబడిన సమాచారం మేరకు టౌన్ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో కైకలూరు రైల్వే స్టేషన్ దగ్గరలో ముద్దాయిలను అదుపులోనికి తీసుకుని వారిని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి వారిపై సిఆర్ నెంబర్ 174/2024 యు /ఎస్. 331(4), 305(ఏ) బిఎన్ఎస్ కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేశారు.ముద్దాయిలు షేక్ మున్నా,ఉప్పాడ కార్తీక్ సాయి, పోట్నూరి హరి అనే దొంగలు ఈ నెల 3వ తేదీన రాత్రి టౌన్ హాల్ ఎదురుగా గల పాముల కాలనీలో ఒక రేకుల షెడ్డులో ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలో ఉన్న బంగారం,వెండి వస్తువులను దొంగలించుకు పోయారు అని సీతారామయ్య ఇచ్చిన ఫిర్యాదు పై కైకలూరు టౌన్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఆ ముద్దాయిలను అరెస్టు చేసి వారి ని రిమాండ్‌కు తరలించారు. విచారణలో భాగంగా ముద్దాయిలపై సుమారు పది కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు అయ్యాయని వివరించారు.

## ఏకగ్రీవంగా పేకేరు, రేలంగి, ఇరగవరం నీటి సంఘాల ఎన్నికలు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** నీటి వినియోగదారుల సంఘం మండలంలోని మూడు ప్రాదేశిక నియోజకవర్గాలు పేకేరు, రేలంగి, ఇరగవరంలలో ఎన్నికలు పూర్తయినట్లు తాహిసీల్దార్ కె. సుందర్రాజు చెప్పారు. ఈమూడు ప్రాధేశిక నియోజకవర్గాలకు ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు తెలిపారు. పేకేరు నియోజకవర్గం నీటి సంఘం అధ్యక్షులుగా నల్లా సురేంద్ర,ఉపాధ్యక్షులుగా కరిపెట్టి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

ఇరగవరం నియోజకవర్గం అధ్యక్షులుగా మల్లుల భాస్కర్ రావు,ఉపాధ్యక్షులుగా మల్లిడి శ్రీనివాసు, రేలంగి నియోజకవర్గం అధ్యక్షులుగా దొమ్మేటి భాస్కరావు, ఉపాధ్యక్షులుగా చుండ్రు దివాకర వెంకటేష్ కుమార్ లు ఎన్నికయినట్లు చెప్పారు మొత్తం 36మంది సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు తెలిపారు.

# బాధితులకు సిఎం సహాయ నిధి ఆసరా





**– ఎమ్మెల్యే బడేటి చంటి చే పలువురికి చెక్కులు అందజేత**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అత్యవసర సమయాల్లో అసరాగా నిలుస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో 9 మందికి 12 లక్షల 62వేల రూపాయల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులలో వైద్యం పొందలేని వారికి సిఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతిఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటూ, మెరుగైన సమాజాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడేవారు ఎవరైనా వారి సమస్యను తన దృష్టికి తీసుకువస్తే ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళి వారికి సాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కొప్పుల వెంకట తులసీరత్నం, పెద్దిబోయిన రామకృష్ణ, తల్లిబోయిన వెంకటేశ్వరరావు, బాలనాగు వెంకట సుబ్బమ్మ, ఎండి హుస్సేన్, షేక్ ఇమామ్ ఖాశీం, వీరవల్లి రాంబాబు, గౌరిపర్తి రాధికా సుభాషిణీలకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, జంపా సూర్యనారాయణ, నెరుసు గంగరాజు, వందనాల శ్రీను, మాకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఛాంబర్స్ విద్యార్థులకు జాతీయస్థాయి సింపోజియంలో ప్రోత్సాహక బహుమతి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక బిఆర్ఆర్అండ్‌జీకే ఆర్ చాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో బీఎస్సీ బయోటెక్నాలజీ విద్యార్థులకు 13,14వ తారీకులలో భీమవరం పద్మశ్రీ డాక్టర్ బి.వి రాజు డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయస్థాయి సింపోజియంలో ప్రోత్సాహక బహుమతి లభించినదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు, దేశం నలుమూలల నుండి ఈ సింపోజియం కు విద్యార్థులు పాల్గొన్నారనీ, చాంబర్స్ విద్యార్థులు కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రసులకు ఉపయోగపడే డయాలసిస్ యంత్ర నమూనాను ప్రదర్శించినారని, అతి తక్కువ ఖర్చులో ఈ నమూనాని తయారుచేసి సందర్శకులను ఆకర్షించుటయే కాకుండా ఆలోచింపచేసినదని, విద్యార్థుల సృజనాత్మకతను పలువురు అభినందించినారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు మాట్లాడుతూ తెలివికి సృజనాత్మకత తోడైతే నూతన ఆవిష్కరణలు ఆవిర్భవించబ డతాయని దానికి నిదర్శనమే ఛాంబర్స్ కళాశాల విద్యార్థులుకు జాతీయస్థాయి సింపోజి యంలో ప్రోత్సాహక బహుమతి లభించినదని అన్నారు. బహుమతి పొందిన విద్యార్థులు సిహెచ్.బిందు భార్గవి,డి రేనా గోల్డ్, ఎన్.దేవి నవ్యశ్రీ, ఎం అంజలి, బి.లావణ్య, పి.బేబీశ్రీ, పి.సాయి పూర్ణిక,ఏ శివమహాలక్ష్మి,కే.బిందు వీరినిపుష్పాకృత్యంతో అభినందించినారు, ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏబిఎస్ మూర్తి, ఎన్ సీతారామ రావు ,డి.సిరి చందన, అంజలి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి మల్లిఖార్జున రావు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మల్లికార్జునరావు కుటుంబ సమేతంగా శనివారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా వారు స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని సమర్పించారు. ఆలయ ఈవో ఎన్ సత్యనారాయణమూర్తి స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందించారు.

## విమాన గోపుర స్వర్ణమయ పథకానికి రూ.1లక్ష విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయ విమాన గోపుర స్వర్ణమయ పథకానికి శనివారం ఉదయం చిన్న నిండ్ర కొలును గ్రామస్తులు జి. మధుసాయి చరణ్ దంపతులు ఆలయ ఆఫీస్ వద్ద సిబ్బందికి ఒక లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు. దాతక కి ఆలయ సూపరింటెండెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం విరాళ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి అభినందనలు తెలిపారు.